తెలుగు దిన పత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
## నిజామాబాద్
గురువారం 21 మార్చి 2024 పేజీలు 8





# భాస్కర్‌రెడ్డిపై అవిశ్వాసం నేడే

### హైకోర్టులో చైర్మన్‌కు చుక్కెదురు

### క్యాంపులో ఉన్న డైరెక్టర్ల రాక

### నేడే అవిశ్వాసం

### కొత్త ఛైర్మన్‌గా రమేష్‌రెడ్డి

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో - ప్రజాజ్యోతి - ఎడ్ల సంజీవ్)






నిజామాబాద్ జిల్లా డిసిసిబి ఛైర్మన్ భాస్కర్‌రెడ్డిపై నేడే అవిశ్వానికి అడ్డంకులు తొలిగాయి. డిసివో శ్రీనివాస్ ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తు ఛైర్మన్ భాస్కర్ రెడ్డి హైకోర్టు మెట్లు ఎక్కారు. మంగళవారం వాదనలు విన్న హైకోర్టు న్యాయమూర్తులు బుధవారం భాస్కర్‌రెడ్డి వినతిని తీరస్కారించారు. దీంతో నేడు (21న) జరగనున్న అవిశ్వాస తీర్మాణం సమావేశం జరగనుంది. దీంతో ఇప్పటికే క్యాంపులో ఉన్న 15 మంది డైరెక్టర్లు బుధవారం రాత్రి నిజామాబాద్ చేరుకోనున్నారు. ఇదిలా ఉంటే ఈనెల 19న చైర్మన్ పదవికి రాజీనామా చేస్తారనే

మిగతా 2లో..

## ఫైనాన్సియర్స్ రిజిస్ట్రేషన్ల తంతు

# జెజె డెవలపర్స్‌లో కొత్త కోణం...

### కేసును దారి తప్పించేందుకే రిజిస్ట్రేషన్లు.?

### పోలీసు కేసు అయిన పట్టించుకోని ఫైనాన్సియర్స్

### అందుబాటులో లేని డెవలపర్స్

### మరోసారి కలెక్టర్, రిజిస్ట్రార్, సిపికి ఫిర్యాదు చేయనున్న బాధితులు

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో - ప్రజాజ్యోతి - ఎడ్ల సంజీవ్)

జెజె డెవలపర్స్ కేసులో కొత్త కోణాలు బయటకు వస్తున్నాయి. వడ్డీ వ్యాపారం పేరుతో అక్రమాలకు పాల్పడుతూ సిరాస్థులను కాజేసే తంతులో పోలీసులు కలుగ జేసుకోవడంతో ఫైనాన్సియర్స్ కొత్త నాటకానికి తెర లేపారు. ఇందుకు ఏకంగా పోలీసు కేసు నమోదు అయినప్పటికి తమకు అనుకూలంగా ఉన్న కొందరు కోనుగోలుదారులకు బుధవారం రిజిస్ట్రేషన్ చేసినట్లు సమాచారం. బాధితుల మధ్య విభేదాలు సృష్టించి పోలీసు కేసులను పక్కదారి పట్టించేందుకు ఈ తాతంగం నడుపుతున్నట్లు బహిరంగ ప్రచారం







జరుగుతుంది. పోలీసు కేసు నమోదు కావడంతో జెజె డెవలపర్స్ అందుబాటులో లేకుండా పోయారు. అప్పటికే పోలీసుల నోటీసులకు సమాధానం ఇచ్చి ఫైనాన్సియర్స్ ఒత్తిడి నుంచి తప్పించుకునేందుకు దూర ప్రాంతాలకు వెళ్లినట్లు సమాచారం. ఇదే




అదనుగా చేసుకున్న ఫైనాన్సియర్స్ తమకు అనుకూలంగా నలుగురు బాధితులకు బుధవారం నిజామాబాద్ రూరల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిసింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులను సైతం తప్పుతోవ పట్టించే ప్రయత్నాలు చేసున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

మిగతా 2లో..

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్,20:** యాసంగిలో జిల్లా రైతాంగం పండించిన వరి ధాన్యం సేకరణ కోసం త్వరలోనే అవసరమైన అన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఈ మేరకు సంబంధిత అధికారులు, సిబ్బందిని సన్నద్ధం చేశామని అన్నారు. యాసంగి సీజన్ లో జిల్లాలో వరి సాగు సాధారణ విస్తీర్ణం లక్షా 13967 హెక్టార్లు కాగా, ఈసారి సాధారణానికి మించి లక్షా 66761 హెక్టార్లలో రైతులు వరి సాగు చేశారని కలెక్టర్ వివరించారు. 11.72 లక్షల మెట్రిక్ టన్నుల



ధాన్యం దిగుబడి చేతికందుతుందని అంచనా కాగా, అందులో 7.57 లక్షల మెట్రిక్ టన్నుల వరకు గంగా కావేరి, ఇతర సన్న రకాలు ఉన్నాయన్నారు. సుమారు 4.15 లక్షల మెట్రిక్ టన్నుల

మిగతా 2లో..

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి..

### రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీలు మేనిఫెస్టో విడుదల చేయాలి

### వారికే తమ సంపూర్ణ మద్దతు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 20:** ఆర్బిఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలనే డిమాండ్ తో దేశవ్యాప్తంగా కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ కమిటీ ఆధ్వర్యంలో గత సంవత్సరం జూలై 26 నుండి ప్రారంభమైన ఆందోళనలు నేటి వరకు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వల్లనే బ్యాంకింగ్ వ్యవస్థ మొదలైందని పేర్కొన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిపై దేశాన్ని పరిపాలిస్తున్న రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకు కోసమే స్వార్థం కోసం చూస్తున్నారే తప్ప దేశానికి రాజ్యాంగం తెచ్చిపెట్టిన మహానుభావుడు అంబేద్కర్ చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ఎందుకు ముద్రించడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రతి ఎన్నికలవేళ తమ స్వలాభం కోసం ఓటు బ్యాంకు రాజకీయాల్లో కోసం అంబేద్కర్ను వివిధ రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు కోసం వాడుకుంటున్నారు తప్ప ఆయనపై కనీస గౌరవం పార్టీలకు లేదని ఆయన ఆవేదన వ్యక్తులు చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ అయితే తమ మేనిఫెస్టోలో కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రిస్తామని ప్రకటిస్తారు వారికి తమ కమిటీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.



# భాస్కర్‌రెడ్డిపై అవిశ్వాసం నేడే

(మొదటిపేజీ తరువాయి..)

ప్రచారం జరిగింది.కానీ హైకోర్టుపై ఆశలు పెంచుకున్న భాస్కర్‌రెడ్డి వాయిదా వేసుకున్నారు. అయితే ఇప్పటికే హైకోర్టు తీర్పు వ్యతిరేకంగా రావడంతో నేడు రాజీనామా చేసేందుకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం.

### "చేతి"కి డిసిసిబి ఛైర్మన్ పదవి...

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా డిసిసిబి ఛైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి పడనుంది. బిఆర్ఎస్ నుంచి డిసిసిబి ఛైర్మన్‌గా భాస్కర్‌రెడ్డి కొనసాగుతున్న సంగతి తెలిసిందే. మొదటి నుంచి భాస్కర్‌రెడ్డిపై వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. అయినప్పటికి అయన తీరు మారకపోవడంతో డైరెక్టర్లు తిరుగుబాటు చేసారు. కానీ స్పీకర్ పదవిలో ఉన్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి కలుగజేసుకోవడంతో వివాదం సద్దుమణుగుతూ వచ్చింది. కానీ అనుహ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అసంతృప్తిగా ఉన్న డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డిసిసిబి వైస్ ఛైర్మన్ నేతృత్వంలో ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణానికి నోటీసులు ఇచ్చారు. డిసివో శ్రీనివాస్ నోటీసులు ఇవ్వడంతో 15 మంది డైరెక్టర్లు క్యాంపునకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఇలా బిఆర్ఎస్ ఛైర్మన్ పదవి ఇప్పుడు కాంగ్రెస్ ఖాతాలో పడనుంది.

### నేడే భాస్కర్‌రెడ్డి రాజీనామా...

ఓడలు బడ్లు అవుతాయని, బండ్లు ఓడలు అవుతాయనే నానుడి ఇక్కడ అక్షరాల రుజువు అవుతుంది. నిన్నటి వరకు అన్నితానై వ్యవహారించిన భాస్కర్‌రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో చుక్కెదురు అయింది. హైకోర్టు మెట్లు ఎక్కిన ఫలితం లేకపోవడంతో రాజీనామాకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం. భాస్కర్‌రెడ్డి రాజీనామా చేసిన చేయ్యకపోయిన అవిశ్వాసం నెగ్గి కొత్త ఛైర్మన్ ఎంపిక ఖాయం అనే ప్రచారం మొదలు అయింది. ఎట్టకేలకు డిసిసిబిపై కాంగ్రెస్ జండా ఎగరవేసినట్లే. ఛైర్మన్‌గా డిసిసిబి వైస్ ఛైర్మన్ రమేష్‌రెడ్డికి అవకాశం దక్కనుంది. ?

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి..)

మేర దొడ్డురకం ధాన్యం నిల్వలు చేతికందుతాయన్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి వచ్చిన పలువురు వ్యాపారులతో పాటు కొందరు స్థానిక వ్యాపారులు సైతం ఆయా ప్రాంతాలలో రైతులను నేరుగా కలిసి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. అదేవిధంగా స్థానిక అవసరాల కోసం కొందరు రైతులు కూడా తాము పండించిన పంట నుండి కొంత మొత్తాన్ని అట్టిపెట్టుకోవడం జరుగుతుందన్నారు. ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఈసారి జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించామని కలెక్టర్ వెల్లడించారు. ధాన్యం సేకరణ కోసం మొత్తం 462 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. వీటిలో సహకార సంఘాల ఆధ్వర్యంలో 417 కేంద్రాలు పని చేయనుండగా, ఐకెపి ద్వారా 39 , మెప్మా ఆధ్వర్యంలో ఆరు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని వివరించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందాలని కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. త్వరలోనే అందుబాటులోకి రానున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా, కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక సదుపాయాలన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఫైనాన్సియర్స్ రిజిస్ట్రేషన్ల తంతు
# జెజె డెవలపర్స్‌లో కొత్త కోణం...

(మొదటిపేజీ తరువాయి..)

### అసలు సంగతి ఇది...

జెజె డెవలపర్స్ రియల్ వ్యవహారంలో వడ్డీ వ్యాపారుల తంతు కీలకంగా మారింది. తము ఇచ్చిన అప్పు వసూలు చేసుకునేందుకు గానూ తమకు సెల్ డీడ్ చేసిన ప్లాట్లను తాము చెప్పిన ధర చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని నమ్మబలికారు. ఇలా చేయడంతో పోలీసులను ఆశ్రయించిన వారిని తప్పుతోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇక్కడ గజం ధర సమస్యగా మారింది. బుధవారం రిజిస్ట్రేషన్ చేసిన వారికి రూ.16 వేలకు గజం చోప్పున చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేసినట్లు బహిరంగ ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి జెజె డెవలపర్స్ నుంచి గజం రూ.8 వేల నుంచి రూ.10 వేల ధరకు కోనుగోలు చేసారు. మద్యవర్తిగా ఉన్న జెజె డెవలపర్స్ రూ.12 వేల ధర వరకు ఇవ్వాలని కోరిన స్పందించని ఫైనాన్సియర్స్ చివరకు హఠత్తుగా కోనుగోలు చేసిన వారికి ఏ ధర చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేసారా.? లేక కేసును తప్పుతోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారా.? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కానీ బయటకు మాత్రం గజం ధర రూ.16 వేల చోప్పున చెల్లించడం వల్ల రిజిస్ట్రేషన్ చేసామని ప్రచారం చేస్తున్నారు. దీంతో కొంత కేసుల తలనోప్పి ఏందుకని, ఫైనాన్సియర్స్‌ను సంప్రదిస్తారనే ప్రయోగాలు చేస్తున్నట్లు తెలిసింది.

### ఏందుకిలా...?

జెజె డెవలపర్స్‌తో భూయాజమానులపై కేసు నమోదు చేసిన పోలీసులు వారికి నోటీసులు జారీ చేసి విచారణ చేస్తున్నారు. అప్పటికే డెవలపర్స్ ఇచ్చిన సమాధానంతో కేసు కొత్త మలుపు తిరుగుతుంది. దీంతో అప్రమత్తం అయిన ఫైనాన్సియర్స్ కొత్త నాటకానికి తెర తీసారు. అందులో భాగంగానే బాధితులకు రిజిస్ట్రేషన్ చేసి న్యాయం చేస్తున్నమనే కొత్త నాటకానికి తెర లేపినట్లు తెలుస్తుంది. దీని వల్ల బాధితులకు న్యాయం చేస్తున్నమని చెప్పి కేసు నుంచి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ వ్యవహారంలో పోలీసులు ఏలా స్పందిస్తారనేది అంతు చిక్కని ప్రశ్నగా మారింది. ఇదిలా ఉండే ఓ పోలీసు అధికారి కలుగజేసుకొని ఈ కేసును తప్పుతోవ పట్టించేందుకు సలహా ఇచ్చినట్లు తెలిసింది. ఇది ఏంత వరకు వాస్తవమో కానీ ఇదే తరహాలో ఫైనాన్సియర్స్ రిజిస్ట్రేషన్లకు ముహుర్తం ఖరారు చేసినట్లు రుడి అయింది. దీంతో డెవలపర్స్ మరోసారి జిల్లా కలెక్టర్, జిల్లా రిజిస్ట్రార్, జిల్లా పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం అవుతున్నారు.

### రిజిస్ట్రేషన్ చేసేది మేమే...

ఈ రిజిస్ట్రేషన్లు వ్యవహారం తెలిసిన బాధితులు కొందరు ఫైనాన్సియర్స్‌ను సంప్రదిస్తే "మా పేరు మీద భూమి ఉంది. మాకు డబ్బులు అడిగిన ప్రకారం ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తాం. లేదంటే మీ దిక్కున్న చోట చెప్పుకోండి" అంటు హెచ్చరించినట్లు బాధితులు వాపోతున్నారు. అయితే ఈ వ్యవహారంపై పోలీసులు ఏలాంటి చర్యలు తీసుకుంటారనేది ఇప్పుడు అంతు చిక్కని ప్రశ్నగా మారింది. సర్వే నంబర్ల వ్యవహారంలో పోలీసు కేసులు నమోదు అయినప్పటికి సబ్ రిజిస్ట్రార్స్ ఏలా రిజిస్ట్రేషన్ చేసారు. దీని వెనక చక్రం తిప్పింది ఎవరు అనేది లెక్క తెలాల్సి ఉంది. చూద్దాం మరి పోలీసులు ఏలాంటి చర్యలు తీసుకుంటారో మరి.

# 22 నే మూల్యాంకన విధులు అందరూ పాల్గొనాలి

### జిల్లా ఇంటర్ విద్యా అధికారి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 20:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇంటర్ మూల్యాంకన కేంద్రంలో బోటనీ, జూలజీ, హిస్టరీ జవాబు పత్రాల మూల్యాంకన విధులు 24వ తేదీ బదులు 22వ తేదీ శుక్రవారం నుండి ముందస్తుగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ రఘురాజ్ తెలిపారు. ఇదివరకు నిర్ణయించిన విధంగా ఈ నెల 22వ తేదీన కామర్స్, కెమిస్ట్రీ జవాబు పత్రాల మూల్యాంకనం కూడా 22వ తేదీనే ప్రారంభమవుతుందని తెలియజేశారు. హిస్టరీ, బాటని, జువాలజీ సబ్జెక్టులు 24వ తేదీకి బదులు 22వ తేదీన మూల్యాంకనం ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ఈ మూల్యాంకనంలో పాల్గొనాల్సిన అధ్యాపకులకు ఇదివరకే ఆయా కళాశాలల లాగిన్లలో నియామక పత్రాలను ఇంటర్ బోర్డు నిక్షిప్తం చేసిందని తెలియజేశారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల, ప్రైవేట్, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల లు, మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో, కేజీబీవీ కళాశాలల లో, మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో, బిసి రెసిడెన్షియల్ కళాశాలలో ఇతర అన్ని జూనియర్ కళాశాలలో వెంటనే ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు పైన తెలియజేసిన సబ్జెక్టు ల మూల్యాంకన విధులు కేటాయించబడిన అధ్యాపకులను తమ విధుల నుండి 21 వ తేదీనే రిలీవ్ చేసి మూల్యాంకన కేంద్రంలో పాల్గొనేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మూల్యాంకన విధులకు అధ్యాపకులను రిలీవ్ చేయని ప్రిన్సిపాల్ ల పై , రిలీవ్ చేసినా విధులలో పాల్గొనని అధ్యాపకులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడానికి ఇంటర్ బోర్డు సిద్ధంగా ఉందని శ్రీ రఘురాజ్ తెలియజేశారు. కావున అధ్యాపకులు అందరూ తమకు కేటాయించిన మూల్యాంకన సబ్జెక్టుల లో శుక్రవారం రిపోర్టు చేయాలని ఆదేశించారు. మూల్యాంకనం విధులలో పాల్గొనని అధ్యాపకుల విషయంలో ఇంటర్ బోర్డు గతంలో జరిమానాలు విధించిన విషయం తెలిసిందేనని , కావున మూల్యాంకన విధులు కేటాయించబడిన అధ్యాపకులు తప్పనిసరిగా విధుల్లో పాల్గొనాలని ఆదేశించారు.

# పేకాట రాయుళ్ళను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 20** పేకాట రాయుళ్ళను టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేసి పట్టుకున్నారు.మండలంలోని గుత్ప,కల్లేడ శివారులో సిపి కల్మే శ్వర్,టాస్క్ ఫోర్స్ ఏసిపి విష్ణుమూర్తి ఆదేశాల మేరకు సీఐ అంజయ్య అధ్వర్యంలో పేకాట స్థావరంపై దాడులు చేసి 5 గురిని అదుపులోకి తీసుకోని 10,520 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.పేకాట రాయుళ్ల పై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.

# లోక్ సభ ఎన్నికల సందర్భంగా లైసెన్స్ ఆయుధాలు పోలీస్ స్టేషన్ లో అప్పగించాలి: పోలీస్ కమీషనర్ వెల్లడి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 20:** లోక్ సభ ఎన్నికల ప్రణాళిక ( Schedule) వెలువడిన నేపధ్యంలో నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని Arms లైసెన్స్ పొందిన వారు సెక్షన్ 21 ఆఫ్ Arms యాక్టు 1959 ప్రకారం నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని Arms లైసెన్స్ పొంది ఉన్నవారు వారి యొక్క లైసెన్స్ ఆయుధాలను సంబంధిత పోలీస్ స్టేషన్ లలో తేది: 23-03-2024 లోపు జమ చేయవలసినదిగా నోటిఫికేషన్ ను జారీచేయడం అయినది. ఎవరయిన లైసెన్స్ ఆయుధాలు జమ చేయనట్లయితే వారిపై Arms యాక్టు ప్రకారంగా చట్టరీత్య చర్యలు తీసుకొనబడును. ఎవరైతే అట్టి ఉత్తర్వుల నుండి మినహాయింపు పొందగోరుతారో వారు, జిల్లా Arms స్క్రీనింగ్ కమిటి, నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరు. ఇతర వివరముల కోసం శ్రీ ప్రేమ్ కుమార్, ఇన్స్పెక్టర్, సి.సి.ఎస (87125-96820) గారిని సంప్రదించగలరు.ద

# ఈ-శ్రమ్ క్లైయిమ్ ల దరఖాస్తులను నెలాఖరులోపు సమర్పించాలి

### జిల్లా కార్మిక శాఖ అధికారి పి.యోహాన్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 20:** ఈ-శ్రమ్ పోర్టల్ లో 2002 మార్చి 31 తేదీ నాటికే పేర్లు నమోదు చేసుకున్న అసంఘటిత రంగ కార్మికులలో ఎవరైనా ప్రమాదవశాత్తు మరణించినా, లేదా శాశ్వత అంగవైకల్యంకు గురైనట్లు అయితే క్లైయిమ్ ల కోసం ఈ నెల అనగా 31 మార్చి 2024 లోపు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కార్మిక శాఖ అధికారి పి.యోహాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి క్లైయిమ్ ల పరిశీలన కోసం అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ను ఆథరైజ్డ్ అధికారిగా కలెక్టర్ నియమించారని అన్నారు. కావున 2022 మార్చి నెలాఖరు కంటే ముందు ప్రమాదవశాత్తు మరణించినా/శాశ్వత అంగవైకల్యంకు గురైన వారి సంబంధీకులు క్లైయిమ్ లకు సంబంధించిన దరఖాస్తులను తగిన ధ్రువీకరణ పత్రాలను జతపరుస్తూ నిర్ణీత గడువులోపు అదనపు కలెక్టర్ కు సమర్పించాలని జిల్లా కార్మికశాఖ అధికారి యోహాన్ సూచించారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించి సిసి రోడ్డు పనులు ప్రారంభం.

**కోటగిరి, మార్చి 20, ప్రజా జ్యోతి.** కోటగిరి మండలంలోని దేవుని గుట్ట తండా గ్రామంలో సేవాలాల్ మందిరం వద్ద కాలనీలో సీసీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించాలని తెలిపారు పనులు నిర్వహిస్తున్న సమయాల్లో కాంట్రాక్టర్ , ఏ ఈ కూడా లేకుండానే పనులు కాంట్రాక్టర్ పనివాళ్ళు నిర్వహిస్తున్నారు



ఈ విషయమై ఏఈ గారికి చరవాణిలో సంభాషించగా మండలంలో ఏ గ్రామంలో కూడా సిసి రోడ్డు పనులు నిర్మాణం చేపట్టడం లేదు ఆయన తెలిపారు కాంట్రాక్టర్ ఎన్నికల కొడుకు ముందే ప్రారంభించామని ఆయన సమాధానం చెప్పారు ఏమి రాసుకుంటావో రాసుకో అని చెప్పడం విడ్డూరకరం కాంట్రాక్టర్ గతంలో టిఆర్ఎస్ లో పనిచేసే కాంగ్రెస్ లోకి రాగానే కాంట్రాక్టర్ పనులను చేయడం ఎంత వరకు సమంజసం అని కాలనీవాసులు పేర్కొన్నారు.

# నేటి యువకులే భవిష్యత్ రాజకీయ దిక్సూచి

*తెలంగాణ బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి గా శివకుమార్*



**బోధన్ ,,మర్చి20,,(ప్రజా జ్యోతి )**
తెలంగాణ బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర కార్యాలయము లో ఏర్పాటు చేసిన సమావేశం లో రాష్ట్ర యువజన నాయకులను ఎన్నుకోవడం జరిగింది .ఈ సందర్భంగా గా నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన శివకుమార్ ను బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి గా శివకుమార్ ను నియమిస్తూ నియామక పత్రం అందచేసారు. లి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పాండు యాదవ్ ,రాష్ట్ర నాయకులు సంజీవ్ ముదిరాజ్ లు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గా శివకుమార్ మాట్లాడుతూ...నేటి యువకులే భవిష్యత్ రాజకీయ దిక్సూచిలు గా నిలుస్తారని.యువశక్తి తోనే అభివృద్ధి పథం లో నడిపించే నాయకత్వం ఉందని. బడుగు బలహీన వర్గాల కోసం, బీసీ సంక్షేమం కోసం నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని, తన దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని సాధ్యమైనంత వరకు బీసీలకు న్యాయం జరిగేలా చూస్తానని, తనను రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి గా నియమించినందుకు రాష్ట్ర నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రజా పాలననా.. లేక నియంతృత్వ ఆయాలననా ?

*సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ తదితరులపై మోపిన పూసపల్లి కుట్ర కేసును వెంటనే ఎత్తివేయాలి*

*జిల్లా కార్యదర్శి బి.భాస్కర్*

**సిరికొండ, మార్చ్ 20 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసి కేంద్ర,రాష్ట్ర నాయకులపై పెట్టిన పూసపల్లి కుట్రకేసును ఎత్తివేయాలని నిరసిస్తూ బుధవారం మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన పలు డిమాండ్లను తెలుపుతూ మాట్లాడారు. పోలీసుల అదుపులో వున్న వారందరినీ వెంటనే విడిచిపెట్టాలని, మాపార్టీ నాయకుల, కార్యకర్తల అరెస్టు కోసం చేసే ప్రయత్నాలను ఆపుచేయాలని, ఏజెన్సీ గ్రామాల్లో కూంబింగ్ లను,ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ గ్రామాలపై పోలీసులు చేస్తున్న దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.



## సాంఘిక సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ గురుకులాల్లో ఆరు నుండి తొమ్మిదవ తరగతిలో మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి ప్రవేశపరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 20:**
తెలంగాణ సాంఘిక సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024 -2025 విద్యా సంవత్సరానికి 6 నుండి 9 తరగతులలో మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి ప్రవేశ పరీక్ష బి ఎల్ వి సి ఈ టి -2024 కు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల కంజర్ల కళాశాల ప్రిన్సిపాల్ జి మాధవి లత తెలిపారు. పాఠశాల వారీగా ఖాళీ సీట్ల వివరాలు WWW.tswreis.acin వెబ్సైట్లో పొందుపరిచారని ఆసక్తికర తల్లిదండ్రులు ఈ వెబ్సైట్ ను సందర్శించి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. అర్హత మరియు ఆసక్తి గల తల్లితండ్రులు పై వెబ్సైట్ ద్వారా 100 రూపాయలు పరీక్ష రుసుము చెల్లించి ప్రవేశ పరీక్షకు విద్యార్థుల పేర్లను ఈనెల 23 -03-2024 వరకు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశపరీక్ష ఏప్రిల్ 21న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాలలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు.

# మోపాల్ మండలంలో పర్యటించిన జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు )

**మోపాల్ ప్రజాజ్యోతి మార్చ్ 20:**
జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) గారు ముగ్పాల్ మండలంలోని అమ్రాబాద్ గ్రామా పంచాయతీలో పర్యటించి నీటి సమస్యను తెలుసుకోవడం జరిగింది . మరియు భైరాపూర్ ,మంచిప్ప గ్రామాల నుండి నిజామాబాదు వైపు వెళు _న్న నీటి సరఫరా తుమ్ పరిశీలించడం జరిగింది మంచిప్ప గ్రామా పంచాయతీ కొండం చెరువు నీటి లెవెల్ మరియు చెరువులో జరుగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వీక్షించి,ఇరిగేషన్ AE -శ్రీనివాస్ గారికి మాట్లాడి పలు విషయాలు తెలుసుకోవడం జరిగింది . ఇట్టి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్



గారితో ,మండల ఎంపీడీఓ బి. లింగం గారు ,MPO -ఇక్బాల్ అహ్మద్ గారు ,AE -ఇరిగేషన్ శ్రీనివాస్ గారు మరియు వినయ్ గారు ,స్థానిక పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది .



మరియు ఈరోజు మండల పరిషత్ కార్యాలయం ముగ్పాల్ నందు పంచాయతీ కార్యదర్శులకు మరియు ఉపాధి హామీ సిబ్బందితో వీక్లీ మీటింగ్ నిర్వహించడం జరిగింది . ఇట్టి సమావేశంలో ఉపాధి హామీ పనులు ,బీసీ లోన్స్ వెరిఫికేషన్స్,వేసవి కాలం దృష్ట్యా గ్రామా నర్సరీలలో మొక్కల జెర్మినషన్ కి తీసుకోవలసిన జాగ్రత్తలు,గ్రామాలలో మంచి నీటి సమస్యలు ,డంపింగ్ యార్డ్ ,క్రిమిటోరియా ,పల్లె ప్రకృతి వనాలలో సదుపాయాలు ,గ్రామాల వారీగా IHHL రిపోర్టులు అన్ని పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకోవడం జరిగింది .మరియు FA లకు TA లకు,పంచాయతీ కార్యదర్శులకు నర్సరీలలో మొక్కలు జెర్మినషన్ 100 % అయ్యేలా చూసుకోవాలని పలు సూచనలు చేయడం జరిగింది . ఇట్టి సమావేశం APO -శ్రీమతి సునీత గారు మరియు ఇతర సిబంది పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ విశ్వవిద్యాలయం లో కామర్స్ విద్యార్థులకు ప్రేరణ

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి మార్చ్ 20:**
తెలంగాణ కామర్స్ అసోసియేషన్ సౌజన్యంతో తెలంగాణ విశ్వవిద్యాలయం కామర్స్ విభాగం,విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ స్థాయి




కామర్స్ విద్యార్థుల ప్రతిభాపాటవాలు, సృజనాత్మకతను వెలికి తీయడానికి ప్రేరణ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య. ఎం.యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో కామర్స్ కు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందన్నారు. ప్రపంచంలో వ్యాపార రంగంలో ముందున్న దేశమే ఆర్థికంగా అగ్రగామిగా ఉందన్నారు. వ్యాపార రంగంలో వచ్చే శాస్త్ర సాంకేతికత ఆర్థిక రంగాన్ని బలంగా ముందుకు తీసుకుపోతుందని పేర్కొన్నారు. అందుకు వాణిజ్య శాస్త్రాన్ని అభివృద్ధి పరచాల్సిన బాధ్యత విద్యావేత్తలతో పాటు, శాసనకర్తల మీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథిగా హాజరైన ఉస్మానియా విశ్వవిద్యాలయం సీనియర్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య ప్రసంగిస్తూ కామర్స్ విద్యార్థులు మార్కెట్లో వస్తున్న ఆధునిక మార్పులను అధ్యయనం చేయాలన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ కామర్స్ విభాగం డీన్ ఆచార్య రాంబాబు గోపిశెట్టి మాట్లాడుతూ కామర్స్ ద్వారా ఉపాధి ఉద్యోగ అవకాశాలు విరివిగా పొందవచ్చునని సూచించారు. ఈ ప్రేరణ కార్యక్రమంలో వివిధ కళాశాలల నుండి వచ్చినా 400 మంది విద్యార్థులు వ్యాసరచన, ఉపన్యాసం, జస్ట్ ఎ మినిట్, ఫేస్ పెయింటింగ్, రంగోలి, కామర్స్ క్విజ్, బిజినెస్ స్కిల్స్ లలో జరిగిన పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలలో న్యాయమూర్తులుగా డా. సిహెచ్ ఆంజనేయులు, ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ సంపత్ కుమార్, డాక్టర్ పున్నయ్య, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ వాణి తదితరులు పాల్గొని ఒక్కొక్క విభాగం నుండి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి వారికి బహుమతులు అందించినారు. ఈ బహుమతి పొందిన విద్యార్థిని విద్యార్థులు ఏప్రిల్ 23 న ఉస్మానియా విశ్వవిద్యాలయం పీజీ కాలేజ్ సికింద్రాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి ప్రేరణ కార్యక్రమంలో పాల్గొంటారని ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య రాంబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ ఆరతి, ఆర్గనైజింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్, ఆర్గనైజ్ మెంబర్లు డాక్టర్ గంగాధర్, డాక్టర్ శ్వేత, రాజు తోపాటు వివిధ కళాశాల నుండి వచ్చిన అధ్యాపకులు పాల్గొన్నారు.

# పైడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన నాయకులు



**మాక్లూర్ ప్రజాజ్యోతి మార్చ్ 20:**
మాక్లూర్ మండల భారతీయ జనతా పార్టీ శాఖ మండల అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆర్మూర్ నియోజకవర్గం MLA పైడి రాకేష్ రెడ్డి అన్నగారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా మాక్లూర్ టౌన్ లో రుక్మిణి సమేత విఠలేశ్వర మందిరం లో అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి, మాదాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి తదుపరి మాదాపూర్ ప్రైమరీ స్కూల్ లో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాక్లూర్ మండల పదాధికారులు, నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానస రెస్టారెంట్ ను ప్రారంభించిన

## -అర్బన్ ఎమ్మెల్యే



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 20:**
ఇందూర్ పట్టణం 19వ డివిజన్ రిలయన్స్ చౌరస్తా కంటేశ్వర్ బైపాస్ రోడ్ లో కిషోర్ యాజమాన్యం వారు నూతనంగా ఏర్పాటు చేసిన మానస రెస్టారెంట్ రెండోవ బ్రాంచ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా గారు పాల్గొని రెస్టారెంట్ ను ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ గారు కిషోర్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతు, ఈ మానస రెస్టారెంట్ నూతన హంగులతో అందరికి అందుబాటులో ఉండేవిదంగా 28 ఏళ్ల అనుభవం ఉన్న వారు రాబోయే రోజుల్లో అంచెలంచెలుగా అభివృద్ధి చెందాలని ఆశీస్సులు అందించారు ఈ కార్యక్రమంలోకార్పొరేటర్ ఇల్లందుల మమతా ప్రభాకర్, బీజేపీ నాయకులు, భాస్కర్, హరీష్ రెడ్డి,రాజేందర్, హరీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 20:** నిజామాబాద్ పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్ లో నిజామాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కేశవ వేణు సోదరుని కుమార్తె వివాహంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## పోషణ్ పక్వాడ కర్యక్రమన్ని నిర్వహించిన భోధన్ ఐసీడీఎస్ ఆదికరులు ...



**బోధన్,20 మార్చి (ఆదాబ్ హైదరాబాద్) :** బోధన్ మండలంలోని సంగం గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం బోధన్ మండల స్థాయిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐసీడీఎస్ సీడీపీఓ జానకి హాజరై గర్భిణిలకు, తల్లులకు పోషకాహారం, పోషణ పద్ధతుల గురించి, ఆరోగ్య లక్ష్మీ భోజనం గురించి, మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత, పిల్లల ఎదుగుదల, జాగ్రత్తల గురించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు రాధిక, సౌజన్య, గంగవేణి, గోపిలక్ష్మి, ఆసియాబేగం, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ

**సిరికొండ, మార్చ్ 20 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండలంలోని చిన్న వాల్గోట్ గ్రామంలో బుధవారం మండల పశు వైద్య అధికారి బాబురావు కాందారే పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... గాలికుంటు వ్యాధి అనేది ఒక అంటూ వ్యాధి అని, ఒక పశువు నుండి ఇంకో పశువుకు సోకుతుందని, పశువులన్నీ ఒకే దగ్గర మందలో ఉండటం వలన, మేత మేసిన, నీరు త్రాగిన సోకుతుందని, మొదట గాలికుంటు వ్యాధి వచ్చినప్పుడు పశువుల యొక్క కాళ్లపైన గాయాలయి పురుగులవుతాయని, వాటిని నాలుకతో నాకడం వలన ఈ వ్యాధి సోకుతుందని, వెంటనే నివారణ కొరకు టీకాలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శరణ్య, వెటర్నరీ అసిస్టెంట్లు శ్రీనివాస్, చంద్రశేఖర్ సిబ్బంది సతీష్ గోపాలమిత్రులు రంజిత్, వెంకన్న మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.



# లిఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజార్టితో గెలిపించండి

### ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి



**నిజామాబాదు ప్రజాజ్యోతి మార్చ్ 20:** ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని వినయ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆలూరు మండలం కల్లెడ గ్రామంలో మున్నూరు కాపు సంఘంలో ఏర్పాటు చేసిన నూతన షెడ్డు మరియు గ్రామంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ



నెరవేరుస్తుందని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో అభివృద్ధి జరగలేదని,కాంగ్రెస్ పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందని చెప్పారు.ఎన్నికల సమయంలో రాజకీయాలు అవసరమని, గ్రామాల అభివృద్ధికి పార్టీల కతీతంగా సమిష్టిగా ముందుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ లతో పాటు అన్ని వర్గాల కోసం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు.ఇప్పటికే నియోజకవర్గానికి రూ.22 కోట్లు తెచ్చనని అన్నారు.అరవింద్ ను 32 వేల మెజార్టీతో ఎంపీ గా గెలిపించామని ఏనాడు గ్రామాల్లో పర్యటించలేదని,ప్రజల కష్టాలు చూడలేదని అన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి అవకాశం ఇవ్వాలని కోరారు.ఎన్నికలు ముగిశాక నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన గ్యారంటీల్లో ఉచిత బస్సు,రూ.10 లక్షల ఇన్స్ రెన్స్,ఉచిత విద్యుత్,రూ.500 కే సిలిండర్ అమలు అవుతోందని,అర్హులైన పేదలకు ఇల్లు మంజూరు చేసే ప్రక్రియ త్వరలో కార్యరూపం దల్చనుందని పొర్కొన్నారు. గ్రామాల్లో గుడి,బడి కోసం నిధులు మంజూరు అవుతున్నాయని,ఆపదలో ఉన్న వారి కోసం సీఎం రిలీఫ్ ఫండ్, అత్యవసర పరిస్థితుల్లో వైద్య ఖర్చులు,ఎల్ఓసీ కోసం నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. గ్రామాల్లో సిసి రోడ్లు,డ్రైనేజీల కోసం పక్కా ప్రణాళిక రూపొందించు కోవలన్నారు. అనంతరం డేగ పోశేట్టీ మాట్లాడుతూ 10 లక్షలు మంజూరు చేపిస్తను అన్నందున వినయ్ కుమార్ రెడ్డి కీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.అంతకు ముందు కల్లెడ లో మున్నూరు కాపు సంఘం భవన ప్రారంభోత్సవ సందర్బంగా వివిధ కుల సంఘాలు,యువజన సంఘాలు వినయ్ రెడ్డిని శాలువా,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి ప్రకాష్,బ్లాక్ అధ్యక్షులు,ఎంపిటిసి వెంకటేశ్వరరావు,సింగిల్ విండో చైర్మన్ బుర్రోల్ల అశోక్,మాజీ సింగిల్ విండో చైర్మన్ కొట్టల లింగరావు,జిల్లా నాయకులు డేగ పోశెట్టి,మాజీ ఎంపిటిసి సతీష్, మాజీ సర్పంచులు రాజేందర్, చిన్నయ్య,రాథోడ్ జైల్ సింగ్, స్వామి,బెగరి రాజు,మున్నూరు కాపు సభ్యులు,కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదావశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి....

**రుద్రూర్, మార్చ్ 20 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రానికి చెందిన చాకలి నాగయ్య (70) అనే వ్యక్తి ప్రమాదావశత్తు కాలు జారీ కాటి వాగు కాలువలో పడి మృతి చెందినట్లు ఎస్సై జి. అప్పారావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రుద్రూర్ గ్రామానికి చెందిన చాకలి నాగయ్య అను వ్యక్తి బస్టాండ్ ప్రాంతంలో ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు, కాగితాలు ఎరుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, నాగయ్య ఈ నెల 18 వ తేదీన ఇంటి నుండి బయలుదేరి వెళ్ళి, తిరిగి రాలేదని, కొన్ని రోజులు పోతంగల్ మండలం హంగర్గ గ్రామంలోని అక్క నాగవ్వ ఇంట్లో ఉండేవాడన్నారు. నాగయ్యకు మూర్చ వ్యాధి



ఉందని, కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదావశాత్తు కాలు జారీ కాలువలో పడి మృతి చెంది ఉండవచ్చని అన్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## కేజీబీవి ప్రత్యేక అధికారుల సమావేశం

### హాజరైన జిల్లా విద్యాధికారి

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 20** మాక్లూర్ మండల కేంద్రంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లాలోని ప్రత్యేక అధికారిణీలు మరియు అకౌంటెంట్ లకు జిల్లా విద్య శాఖ అధికారి దుర్గాప్రసాద్ మరియు సెక్టోరీయల్ అధికారి వనిత సమావేశం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా పదవ, తరగతి విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా,ఎండల తీవ్రత దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థినులు మస్ కాపింగ్ పాల్పడకుండా చూడాలన్నారు.రికార్డులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు.విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందేలా చూడాలి అని అన్నారు.బిల్స్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు.



# గోదావరి నదిలో దూకి ఒకరి మృతి

**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 20 :** గోదావరి నదిలో దూకి ఒకరు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నట్లు ఎస్సై ఈ సాయన్న తెలిపారు. వివరాల్లోకి వెళితే ఎడపల్లి మండలంలోని అంభం గ్రామానికి చెందిన బండారుపల్లి పోశెట్టి 39 సంవత్సరాల అనే వ్యక్తి గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి గత వారం రోజులు కిందట భార్యతో మనస్పర్థలు రావడంతో తల్లిగారి ఇంటికి వెళ్లిపోవడంతో మరియు అప్పుల బాధలు ఉండడంతో మానసికంగా జీవితంపై విరక్తి చెంది గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడని తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మూగజీవాలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

.... ఏడి కిషన్



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 20 :** గ్రామాలలోని మూగజీవాలకు గాలికుంటూ టీకాలను తప్పనిసరిగా వేయించాలంటూ జిల్లా పశు వైద్య అధికారి కిషన్ అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో గాలికుంటు టీకాల కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి విట్టల్ నేతృత్వంలో గేదెలకు ఆవులకు టీకలను వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని రైతులు మూగజీవాలైనటువంటి వాటికి గాలికుంటు వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలను వేయించాలని అన్నారు. మూగ జీవాలకు సంబంధించిన వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు మండలంలోని వైద్య అధికారులను కలిసి తగు సూచన సలహాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారులు ప్రవీణ్, శశిరేఖ, నవీన్, భీమ్రావు, భాస్కర్, యశ్వంత్, లక్ష్మణ్ సావిత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పైడి జన్మదిన వేడుకలు

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 20** మాక్లూర్ మండల కేంద్రంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా మండల కేంద్రంలో గల రుక్మిణి సమేత విఠలేశ్వర ఆలయంలో అర్చన,పూజ కార్యక్రమాలు నిర్వహించి,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం మాదాపూర్ ప్రైమరీ స్కూల్ లో పండ్లు పంపిణి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు సురేశ్,హన్మండ్లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

